జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

శనివారం | 28 | జూన్ | 2025 | పేజీలు: 09

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతికి స్పందించిన

# నూతన కలెక్టర్



కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ఎట్టకేలకు ఆరోగ్య శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నుంచి హౌసింగ్ బోర్డు పరిధిలోని ఆసుపత్రి స్థలాల్ని స్వాధీనం చేసుకోవాలని, ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పలుమార్లు ఆరోగ్య శాఖ అధికారులను, జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మను చౌదరిని గత గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి మాధవరం కృష్ణారావు కలిశారు. నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. హౌసింగ్ బోర్డుకు చెందిన ఒక ఎకరం 17 గుంటల విలువైన స్థలాన్ని వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించినప్పటికీ ఆరోగ్య శాఖ అధికారులు ..మిగతా 2లో



### మహంకాళి బోనాల ఉత్సవానికి

# మంత్రులకు ఆహ్వానం

**మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించిన నల్లపోచమ్మ మహంకాళి దేవాలయ కమిటీ నటరాజ్ నగర్ సబ్జెమండి ఉమ్మిడి దేవాలయ కమిటీ**

శేరిలింగంపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి): నల్లపోచమ్మ మహంకాళి దేవాలయ కమిటీ నటరాజ్ నగర్ సబ్జెమండి ఉమ్మిడి దేవాలయ కమిటీ తరపున 103 బోనాల ఉత్సవానికి మంత్రివర్యులు కొండా సురేఖ ని పొన్నం ప్రభాకర్ ఆహ్వానించడం అలాగే కాల్వ సుజాత ని కూడా ఆహ్వానించడం అయినది దానికి వారు తప్పకుండా వస్తావని హామీ ఇవ్వడమైనది అలాగే ఎంతో పురాతనమైన ప్రతిష్టాత్మకమైన అమ్మవారి ఉత్సవానికి అంబారిని తీసుకురావడం రావడం జరుగుతుంది. దీనికి ప్రభుత్వం తరపున అన్ని వసతులు పారిశుధ్యం కానీ ఎలక్ట్రిసిటీ గాని మంచినీటి సరఫరా విషయంలో కానీ అన్ని కూడా సమకూర్చవలసిందిగా వారికి తెలియడం జరిగింది వీరిని కలవడానికి దేవాలయ కమిటీ అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ కోశాధికారి దేశ బోయిన గోపాల్ సలహాదారులు శ్యాంసుందర్, నంద కిషోర్, ఉపాధ్యక్షులు నాస నర్సింగ్ రావు,రమేష్, భాస్కర్, పాపయ్య, క్రాంతి, బిక్షపతి, కమిటీ వాళ్ళందరూ కూడా వెళ్లి ఆహ్వానించడం అయినది.



### శాంతి భద్రతల పరిరక్షణకే

# ఫ్లాగ్ మార్చ్..

**పరిగి డీఎస్పీ శ్రీనివాస్**



పరిగి, జూన్ 27 (ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా పరిగి లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు పరిగి పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు.ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్ర వారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే పరిగి పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై గాంధీ చౌక్ , బహార్ పేట్ చౌరస్తా, ఖాన్ కాలనీ, టీచర్ కాలనీ బస్టాండ్ వరకు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ..మిగతా 2లో





### ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా

# వేరుచేసి వేయాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**4వ డివిజన్ ఫోర్ట్ వ్యూ అపార్ట్మెంట్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**2వ డివిజన్ గాయత్రి నగర్ కాలనీలో డ్రైనేజీ క్లీనింగ్ పనులను**

**3వ డివిజన్ మాధవినగర్ కాలనీలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**

రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ ఇండ్లలోని వ్యాపార సముదాల్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ..మిగతా 2లో



### శాంతి భద్రతల పరిరక్షణకే

# ఫ్లాగ్ మార్చ్

**మొదటి పేజీ తరువాయి...**

స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఉండారని, ఏదైనా సమస్యలు వస్తే పోలీస్టేషన్ ని పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. తప్పు చెయ్యనప్పుడు ఎవరికి తలవంచనవసరం లేదని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పీ శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్ సిబ్బంది , ఆర్ఏఎఫ్ అధికారులు, అసిస్టెంట్ కమాండెట్ జితేందర్ నందువార్ రాంచెందర్, ఇనిస్పెక్టర్ రవిందర్ రోషన్, బి.రాజు, కెఆర్ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతికి స్పందించిన

# నూతన కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి...**

పట్టించుకోవడం లేదని, కనీసం స్థలాన్ని స్వాధీనం కూడా చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ తో పాటు పలువురు అధికారులు వచ్చి ఆసుపత్రికి కేటాయించిన స్థలాల్ని స్వాధీనం చేసుకున్నట్లు హౌసింగ్ బోర్డు వెస్టన్ డివిజన్ ఈ ఈ కిరణ్ బాబు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చేయడమే కాకుండా స్థలాన్ని స్వాధీనం చేసే విషయంలో చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను హౌసింగ్ బోర్డు వాసులు అభినందించారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకొనున్నారు. ఆసుపత్రి స్థలం స్వాధీనం విషయంలో అడిగిన వెంటనే స్పందించి వారం రోజుల్లోనే స్థలాల్ని స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకున్న కలెక్టర్ మను చౌదరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.



### ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా

# వేరుచేసి వేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 4వ డివిజన్ ఫోర్ట్యూ అపార్ట్మెంట్ లో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన కల్పించి,2వ డివిజన్ గాయత్రి నగర్ కాలనీలో డ్రైనేజీ క్లీనింగ్ పనులను,3వ డివిజన్ మాధవినగర్ కాలనీలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర.






ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ మధుసూదన్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లవేళలా కార్మికుల పక్షాన ఉంటూ

# వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్**



**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం "కిడ్జ్ ఫెసిలియస్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ" గాజులరామారం పరిధిలోని లో నాదిష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ లో సెక్యూరిటీ సూపర్వైజర్ గా మానేయడం జరిగింది. నాదిష్ అనే కార్మికుడికి ఈ సంవత్సరం మార్చ్ నెల వేతనం 24,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లకంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా నాదిష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి విసుగు చెందిన సెక్యూరిటీ కార్మికుడు నాదిష్ తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి సెక్యూరిటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి నాదిష్ కి రావలసిన వేత్తనం 24,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు నాదిష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించం

## చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య

## ఇంద్రారెడ్డి నగర్ లో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించమని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి రెవెన్యూ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ లో సర్వేనెంబర్ 56 ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన 2.20 ఎకరాల స్థలంలో ఏడుగురు స్థానికులు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నట్లు సమాచారం రావడంతో రెవెన్యూ సిబ్బంది పోలీసులు సీఐ భూపాల్ శ్రీధర్ ఎస్సై సంతోష్ ఆర్ఐ చంద్రమోహన్ తమ సిబ్బందితో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎవరిని ఉపేక్షించబొమని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నర్సింలు ప్రకాష్ ఆంజనేయులు రవీందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పురపాలక కమిషనర్ గారి పోస్టింగ్ తో బంజారాల హర్షం



**కొడంగల్ జూన్ 27 ప్రజా జ్యోతి న్యూస్** శుక్రవారం కొడంగల్ మున్సిపల్ కమిషనర్ గా రీ పోస్టింగ్ తో కోడంగల్ మున్సిపల్ కమిషనర్ గా చార్జీ తీసుకోవడం జరిగిందని మాజీ తాజా కౌన్సిలర్ శంకర్ నాయక్ బంజారా సోదరులతో కలిసి మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ను శాలువా పూలమాలతో సన్మానించడం జరిగిందని అనంతరం నర్సింగ్ టీచర్ , సోమల నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం డైరీ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సోదరులు కొడంగల్ మున్సిపల్ ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్ , ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ తార్య నాయక్ , మోతిలాల్ నాయక్ , సుభాష్ నాయక్ , చందర్ నాయక్ , పాండు నాయక్ తో పాటు పలువురు బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు .

# పాములతో జాగ్రత్తగా ఉండాలి స్నేక్ క్యాచర్ ఆజాం



**కుల్కచర్ల మండలం ప్రజా జ్యోతి జూన్ 27** కుల్కచర్ల గ్రామంలో పాములతో జాగ్రత్తగా ఉండాలని స్నేక్ క్యాచర్ అజాం అన్నారు. కుల్కచర్ల గ్రామంలో ఓ కాలనీలో పాము కలకలం సృష్టించింది. దాన్ని చూసిన స్థానికులు వెంటనే స్నేక్ క్యాచర్ సమాచారం అందిం చారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఆయన పాముని పట్టుకుని తీసుకెళ్లాడు. ఈ సందర్భంగా 3 వార్డు స్థానికులు మాట్లాడుతూ... కాలనీలో పాత ఇంటి గోడలు, పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండడం వలన పాములు వస్తున్నాయని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

## సుమారు 1.2 కిలోల గంజాయి స్వాధీనం

## మీడియా సమావేశంలో డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి




**తాండూర్ జూన్ 27 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలో అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని తాండూర్ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అట్టి వ్యక్తి వద్ద సుమారు 1.2 కిలోల మేరకు లభించిందని తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ నేత్రత్వంలో పట్టణ పోలీస్ లు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి చేతిలో ఉన్న సంచిని పరిశీలించడంతో ఆ వ్యక్తి వద్ద గంజాయి లభించినట్లు చెప్పారు. పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించిన అనంతరం విచరించగా అట్టి వ్యక్తి యాలాల మండలం రాస్న%శీ% గ్రామానికి చెందిన లాల్ మహమ్మద్ వయస్సు 21సంవత్సరాల వ్యక్తిగా గుర్తించినట్లు చెప్పారు. లాల్ మహమ్మద్ కల్గి ఉన్న ఓ సంచిలో 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అట్టి వ్యక్తి ని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ 30 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

# యువత ఉపాధి రంగంలో రాణించాలి

## సొసైటీ చైర్మన్ మొగులయ్య, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్.



**కుల్కచర్ల మండలం ప్రజా జ్యోతి జూన్ 27** కుల్కచర్ల మండల కేంద్రం పెద్ద గేట్ పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి ముఖద్వారం పక్కన కోస్గి మండలం నాచారం గ్రామ యువకుడు డబ్బు రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సువర్ణ డైగ్నోస్టిక్ సెంటర్ షాపును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ మొగులయ్య,కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉపాధి రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయిందని ఎవరిమీద ఆధారపకుండా స్వయం ఉపాధి రంగంలో రానించాలని అన్నారు.కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే రావాలని ఏమి లేదు కాబట్టి వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉంటే చాలనికొనియాడారు.ఈ డైగ్నోస్టిక్ సెంటర్ లో మూత్ర,రక్త,హార్మోనల్ పరీక్షలు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేష్, మాజీ ఎంపిటీసీ మాలే కృష్ణయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,పోలేపల్లి కృష్ణయ్య,ఊరడి చంద్రయ్య,నాగని బిచ్చయ్య,సురేష్,లాలు,ఘంటసాల పెంటయ్య,తుప్పలి వెంకట్ రాములు,మొగులయ్య,దొమ్మ వెంకట్,నాగని మురళి, మహేష్,డైగ్నోస్టిక్ సెంటర్ కుటుంబ సభ్యులు, యువకులు,మహిళలు,తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి





**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా సమితి సమావేశం అబ్దుల్లాపూర్మెట్ మండల్ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 2 సిపిఐ ఆఫీస్ లో శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ముచ్చపోతు రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా ఇంచార్జ్ ముత్యాల యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ మండల సహాయ కార్యదర్శి అజ్మీర్ హర్సింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి డి వేణుగోపాల చారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్లె నరసింహ మాట్లాడుతూ సమగ్ర సాంస్కృతిక విధానం ప్రకటించాలని రాష్ట్రస్థాయి కళాకారుల సదస్సు జరుగుతుందని పల్లె నరసింహ తెలిపారు..ఈనెల 30న జరిగే సదస్సులో కవులు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఉద్యమ కళాకారులకు సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిల్లల చదువులకు ప్రయాణాల్లో రాయితీలు ప్రకటించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కళాకారులకు కోట ఇవ్వాలని క్రీడాకారుల మాదిరిగా కళాకారులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కళాకారుల తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈనెల 30న జరిగే సదస్సులో రంగారెడ్డి జిల్లా కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధమ పాత్ర పోషించారని భారత కమ్యూనిస్టు పార్టీ ఏ పోరాటంలో నైనా కళాకారుల పాత్ర ముందుంటుందని ప్రజా నాయకుడు ఏ మీటింగ్ పెట్టి మాట్లాడాలన్నా ముందుగా కళాకారులు తమ పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి కూర్చోబెట్టిన తర్వాతే నాయకుని ప్రసంగం ఉంటుందని కొనియాడారు. తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులకు ఎల్లవేళలా వారికి సంబంధించిన డప్పులు, బట్టలు, చీరలు, గజ్జలు రకరకాల వస్తువులు తీసుకోవడానికి ప్రజానాట్యమండలి ఇన్చార్జిగా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పగడాల మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి భాస్కర్, కోలాట బృందం నాయకులు అడిమాయ్య, శ్రీకాంత్, సావిత్రి, మంగ, శైలజ, మల్లేష్, మరియు కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలి

**తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలి**

**రామకృష్ణ సంక్షేమసంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి**






**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా వేరువేరుగా ఉంచితే ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉంటారని రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ నగర్ లో దోమల బెడద ఎక్కువగా ఉందని అధ్యక్షుడు పురేందర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారి వెంకటేశ్వర్లు రామకృష్ణ వీధిలో పర్యటించి దోమల నివారణకు ఆటో ద్వారా ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ తేజశ్రీ, పద్మ, సిబ్బంది పాల్గొని కాలనీలో రాత్రి ఎనిమిది గంటలకు పాగింగ్ చేశారు. కాలనీ ప్రజల క్షేమము అవసరాల కొరకు ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా నిర్వహిస్తామని అసోసియేషన్ వారు తెలిపారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిజెపిలో చేరికలు

**మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**



**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** దేశంలో మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువత బిజెపి పార్టీలో చేరుతున్నారని బిజెపి నేత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామ యువకులు మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం సమక్షంలో బిజెపి పార్టీలు చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. దేశ రక్షణ బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారు మాదిరెడ్డి మహేందర్ రెడ్డి, ముంద్రిక బంటి గౌడ్, సతీష్, హీరేఖర్ పాండు, నిఖిల్, ఊరడి శివకుమార్వార్ల శివకుమార్, అక్షయ్ గౌడ్, చుక్కల వేణు గౌడ్ కావలి శివ, బూనేటి అక్షయ్ గౌడ్, అఖిల్ గౌడ్, చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో ఘనంగా చిత్రక ఫ్యాబ్రిక్స్ బోటిక్యూ ప్రారంభోత్సవం




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజాజ్యోతి)** నాగార్జున సాగర్ జాతీయ రహదారి తుర్కయంజాల్ లోని హోండా షోరూం ప్రక్కన శుక్రవారం చిత్రక ఫ్యాబ్రిక్స్ అండ్ బోటి క్యు ను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి చిత్రక ఫ్యాబ్రిక్స్ అండ్ బోటి క్యు నిర్వాహకులు తేజస్విని, సుకన్య, నరసింహారెడ్డిలతో కలసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల మహిళలు యువతులకు నాణ్యతతో కూడిన వస్త్రాలను అందరికీ అందుబాటు ధరల్లో అందించేందుకు నిర్వాహకులు తుర్కయంజాల్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అనంతరం నిర్వాహకులు తేజస్విని సుకన్య నరసింహారెడ్డి మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఫ్యాబ్రిక్స్ బోటి క్యు వస్త్రాలను సరసమైన ధరలకు అందించడం తమ ప్రత్యేకత అన్నారు.ఈ అవకాశాన్ని తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్,బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్,నోముల దయానంద్ గౌడ్,కోషిక ఐలయ్య,బిజెపి పార్టీ నాయకులు బచ్చిగళ్ళ. రమేష్,పాండాల శ్రీధర్,బద్దం రవీందర్,గంగని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా న్యాయవాది రామగల్ల వెంకటేష్ నియామకం

**పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తా- రాజేంద్రనగర్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రామగల్ల వెంకటేష్**



**రాజేంద్రనగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన రామగల్ల వెంకటేష్ ను రాజేంద్రనగర్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వు జారీ చేసింది.ఈ సందర్భంగా రామగల్ల వెంకటేష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి రాజేంద్రనగర్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ గారు నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. తనకుఇచ్చిన అవకాశం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. నేను ఒక సామాజిక వర్గం దళిత కుటుంబానికి చెందిన తన బాల్యం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి కష్టపడి న్యాయవాది వరకు చేరుకున్నాను అన్నారు. ఇలాంటి అవకాశం తనకు దక్కడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పుడు పేద ప్రజల పక్షాన న్యాయం పక్షాన ఉండి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తానన్నారు. తనను ప్రోత్సహించిన చంద్రారెడ్డి, జలపల్లి నరేందర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

# బహుజన ప్రజలు బ్రాహ్మణ పూజారులను పిలువకూడదు

**ముకుత్ సింగ్ యాదవ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**ముకుత్ సింగ్ యాదవ్ పై బ్రాహ్మణులు చేసిన దాడిపై ఆర్ఎస్ఎస్ స్పందించాలి**

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల ప్రజలు తమ ఇండ్లలో శుభకార్యాలకు బ్రాహ్మణ పూజారులను పిలవకూడదాన్ని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఇటావా జిల్లాలో ఎత్వా గ్రామంలో ముకుత్ సింగ్ యాదవ్ పై బ్రాహ్మణులు దాడి చేయడం బాధాకరమన్నారు. ముకుత్ సింగ్ యాదవ్ పై దాడి చేసిన బ్రాహ్మణులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముకుత్ సింగ్ యాదవ్ అనేక గ్రామాలు తిరుగుతూ ఎత్వా గ్రామంలో భాగవత్ కథలు, దేవుని కథలు, ప్రవచనాలు చెప్పే వ్యక్తిపై దాడి చేయడం దురదృష్టకరమన్నారు. మొదటి రోజు కథ విన్న తర్వాత ముకుత్ సింగ్ యాదవ్ కులం 'యాదవ్' అని తెలియగానే బ్రాహ్మణులు అగ్గి మీద గుగ్గిల మయ్యారని, ముకుత్ సింగ్ యాదవ్ ను బ్రాహ్మణు లు బూతులు తిడుతూ, మొహంపై చెప్పులతో బూట్లు తెగే దాగా విపరీతంగా కొట్టారని అన్నారు. శూద్రుడైన ముకుత్ సింగ్ యాదవ్ ప్రవచనాలు చెప్పకూడదు. పూజారిగా ఉండకూడదు అని, యాదవ కులం దళితలతో సమానం అని గుండు కొట్టించారు. దీంతో బ్రాహ్మణులు ఆగకుండా బ్రాహ్మణ మహిళ మూత్ర మును ముకుత్ సింగ్ యాదవ్ మీద పోశారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ బ్రాహ్మణులపైన చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో ఉన్న హిందూ దేవాలయాలలో 80 శాతం ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన వారిని పూజారులుగా నియమించాలన్నారు. ముకుత్ సింగ్ యాదవ్ పై జరిగిన దాడిపై ఆర్ఎస్ఎస్ స్పందించాలని డిమాండ్ చేశారు.

## నేడు పెద్ద అంబర్ పేట్ నూతన ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ భవనం ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ నూతన ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని కుంట్లూరు రోడ్డులోని సూర్య నగర్ కాలనీ లో నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని స్టేషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జంగం ధన్వంత్ రెడ్డి తెలిపారు.జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్.ఉజ్వల రెడ్డి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ సి నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు ఎక్సైజ్ పర్యాటకం సాంస్కృతిక పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారని,విశిష్ట అతిథులుగా విశిష్ట అతిథులుగా తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇండస్ట్రీస్ కామర్స్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సమాధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్రంగారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రిన్సిపల్ సెక్రటరీ రెవిన్యూ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సయ్యద్ అలీ మూర్తాజా రిజ్జు సయ్యద్ అలీ మూర్తాజారిజ్జు,ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్,డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శానవాజ్ ఖాసీం,డిప్యూటీ కమిషనర్ దశరథ,అసిస్టెంట్ కమిషనర్ కిషన్,శాసనమండలి సభ్యులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ పోటీలో సత్తా చాటిన తెలంగాణ సెయిలర్లు



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** మలేషియాలో జరిగిన ప్రతిష్టాత్మక లంకావీ యూత్ ఇంటర్నేషనల్ రెగట్టాలో ఒక స్వర్ణం, రెండు రజత పతకాలను గెలుచుకుని తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారని కోచ్ సుహీమ్ షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ 420 మిక్స్డ్ డబుల్స్ అండర్-19 విభాగంలో తనుజ కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్ స్వర్ణ పతకాన్ని అందుకున్నట్లు చెప్పారు. ఇదే విభాగంలో దీక్షిత కొమరవెల్లి, గణేష్ పీర్కట్ల జోడీ రజతం గెలుచుకున్నారని తెలిపారు. దీంతో స్వర్ణ, రజత పతకాలు రెండూ తెలంగాణకే దక్కాయన్నారు. అండర్-15 ఆప్టిమిస్ట్ విభాగంలో లాహిరి కొమరవెల్లి అద్భుత పోరాట పటిమతో రజత పతకాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. జూలై 1 నుంచి హుస్సేన్ సాగర్‌లో జరగనున్న తదుపరి రెగట్టా పోటీల కోసం తమ శిక్షణను పునః ప్రారంభించనున్నారని తెలిపారు.

## బాలానగర్ రూపురేఖలు మారుస్తున్న రఘురామ్ గ్రూప్



**ఇప్పటికి 40కి పైగా ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి**

**నిర్మాణ రంగంలో నాలుగు దశాబ్దాల అపార అనుభవం**

**శేరిలింగంపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి):** నాలుగు దశాబ్దాలకు పైగా అపార అనుభవంతో, హైదరాబాద్ నగరానికే చెందిన రియల్ ఎస్టేట్ దిగ్గజం రఘురామ్ గ్రూప్ నగర జీవన పరిస్థితుల్లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతోంది. ప్రధానంగా నమ్మకం, నాణ్యత, సృజనాత్మకతలతో నిర్మాణ రంగాన్ని శాసిస్తోంది. నగరంలోని బాలానగర్ ప్రాంతం ఒకప్పటి కంటే ఇప్పుడు బాగా మారిపోయింది. నివాస, వాణిజ్య ప్రాంతాల సముదాయంగా రూపొందుతోంది. దాంతో ఈ ప్రాంతాన్ని తన ప్రాజెక్టులతో తీర్చిదిద్దడంలో రఘురామ్ గ్రూప్ ముందంజలో నిలిచింది.

1986లో స్థాపించిన రఘురామ్ గ్రూప్ ఇప్పటివరకు విజయవంతంగా 40 ప్రాజెక్టులు పూర్తిచేసింది. వెయ్యికి పైగా కుటుంబాలకు విలువతో కూడిన గృహాలను అందించింది. నిర్మాణరంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ, వినియోగదారుల అభిరుచులకు పెద్దపీట వేస్తూ, ఎప్పుడూ అత్యున్నత జీవన ప్రమాణాలు అందించడమే ఈ గ్రూప్ ప్రాధాన్యతగా నిలిచింది.ఈ సందర్భంగా రఘురామ్ గ్రూప్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, "కేవలం ఉండడానికి గూడు అన్నట్లు మాత్రమే కాకుండా, ఒక సంపూర్ణ గృహాన్ని అందించడమే ప్రధానంగా మా ప్రయాణం ఇన్నేళ్లుగా సాగుతోంది. నమ్మకం, సరైన జీవనశైలి, సుదర్ఘకాల మన్నికలను ఈ ఇళ్లు ప్రతిబింబిస్తాయి. బాలానగర్ ప్రాంతం గణనీయంగా మారుతుండడంతో అధునాతన ఆలోచనలతో కూడిన డిజైన్లు, పట్టణాభివృద్ధిలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ ఈ ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని చెప్పారు. రఘురామ్ గ్రూప్ చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు జీహెచ్ఎంసీ అనుమతులు, రెరా సర్టిఫికేషన్‌తో పాటు.. ప్రముఖ ఆర్థిక సంస్థల నుంచి కూడా ఆమోదం ఉంటుంది. సంపూర్ణ పారదర్శకత ఉండడంతో ఇల్లు కొనేవారికి, పెట్టుబడిదారులకు కూడా పూర్తి మనశ్శాంతి లభిస్తుంది. చెప్పిన సమయానికి ప్రాజెక్టు డెలివరీ చేయడం, కస్టమర్లకు పూర్తి సంతృప్తిని ఇవ్వడం, ప్రధానమైన ప్రాంతాల్లోనే ప్రాజెక్టులు చేపట్టడంపై దృష్టి పెట్టడంతో ఈ గ్రూపు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకమైన, దూరదృష్టి కలిగిన సంస్థగా పేరుప్రఖ్యాతులు సంపాదించుకుంది.

## మరోసారి తెరపైకి మట్కా రాయుళ్ళు

**ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన పట్టణ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన సీఐ సంతోష్ కుమార్**



**తాండూర్ జూన్ 27 ప్రజా జ్యోతి:-** తాండూరు పట్టణంలో మట్కా జూదం మరోసారి తెరపైకి వచ్చింది. తాండూర్ పట్టణంలో మచ్చు కైనా కనిపించని మట్కా చూదాం ను నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టణ పోలీసులు పట్టుకుని కటకటాలోకి పంపించారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణం గాంధీనగర్ కు చెందిన షేక్ అబ్దుల్ సత్తార్ తండ్రి అబ్దుల్ మజీద్, అలాగే ఇందిరమ్మ కాలనీకి చెందిన మహ్మద్ షఫీ తండ్రి అబ్దుల్ రెహ్మాన్ లను పట్టణం పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అట్టి వ్యక్తుల ద్వారా రూ 4వేల 120 రూపాయలు నగదు, అలాగే మట్కా చిట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేకాట, ( మూడుముక్కలాట )మట్కా జూదం అడినట్లు గుర్తిస్తే అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎవరైనా ప్రజలు గుర్తించిన ఎడల పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన సిఐటీయు నాయకులు

**మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధితులు స్వీకరించిన వెంకటేశం ను సిఐటియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం 16,500 వేతనం ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్ కార్మికులు నష్టపోకుండా అమలు చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... కార్మికులకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి లభించే అన్ని బెనిఫిట్స్ కార్మికులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ప్రభుదాస్ మున్సిపల్ యూనియన్ నాయకులు జనార్ధన్, నరసింహ, దస్తగిరి, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

**ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్**

**అదనంగా 82మందికి ఇండ్లు మంజూరు చేయాలనీ వజ్రేష్ యాదవ్ కు వినతి పత్రం**



**శామీర్ పేట్, జూన్ 27,(ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ ఉద్దెమర్రి లో అర్హులైన నిరుపేదల కుటుంబాలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దెమర్రి గ్రామానికి మొదటి విడతలో 22 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణం పనులు చేపట్టారని తెలిపారు. గ్రామంలో అదనంగా మరో 82మంది ఇండ్లు లేనివారు ఉన్నారని వారికి రెండవ విడతలో ఇండ్లు మంజూరు చేయాలని టిపిసిసిని కోరినట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ పట్ట బాలనర్సిహా, నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, వెంకటగిరి ప్రసాద్, దుర్గం ప్రవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### జయేశ్ రంజన్ ప్రారంభించిన ఎఫ్ టి సి సి ఐ యొక్క

# ఐఐటీఈ ఎక్స్ 2025

**తెలంగాణలోని ప్రముఖ పరిశ్రమా నవోన్నతి, సాంకేతిక ప్రదర్శన**



**శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** పరిశ్రమ వాణిజ్య రంగంలో 108 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 2025 ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఎక్స్‌పో రెండవ ఎడిషన్‌ను హిట్‌ఎక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్‌లో ప్రారంభించింది.ఈ ప్రదర్శన జూన్ 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ గారు ముఖ్య అతిథిగా ఎక్స్‌పోను ప్రారంభించారు.అనంతరం ఆయన పలు స్టాళ్లు సందర్శించి, ప్రదర్శకులతో మాట్లాడుతూ.. తాజా ఉత్పత్తులను పరిశీలించారు.బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలతో సహా పరిశ్రమల పూర్తి ఎకోసిస్టమ్ ఈ ఎక్స్‌పోలో ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషకరం. 110 పైగా ప్రదర్శకులు పాల్గొనడం, ప్రారంభ సమయం నుంచే మంచి సందర్శకుల హాజరు ఉండటం ఆశాజనకంగా ఉంది, అని ఆయన అన్నారు. ఎఫ్ టి సి సి ఐ అధ్యక్షుడు డా. సురేష్ కుమార్ సింగ్‌హాల్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐఐటీఈఎక్స్ ప్రదర్శన ద్వారా ఎంఎస్ఎంఈ లకు ఆధునిక సాంకేతికతను పరిచయం చేస్తూ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి తోడ్పడే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రదర్శన ప్రపంచ ఎం ఎస్ ఎం ఈ దినోత్సవం రోజున ప్రారంభమవడం ఎంతో ప్రాసంగికం అన్నారు.నాస్కామ్,టి-హబ్ ప్రత్యేక ప్యావిలియన్లు కలిగి ఉన్నాయి అందులో 20 పైగా స్టార్టప్‌లు ప్రదర్శించబడ్డాయి .ట్రూజాన్ సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ భవాని సురేష్ ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయాలని సూచించారు.పీఎం సూర్య ఘర్ పథకం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలన్నీ 2025 నాటికి శాత శాతం సోలార్ కావాల్సిందే. తెలంగాణలోని 30,000 పాఠశాలలను సోలార్ విద్యుత్తుకు మార్చాలి. కొత్త కమర్షియల్ భవనాల్లో కనీసం 20% భాగం సోలార్ ఆధారంగా ఉండాలి."మార్గదర్శి చిర్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఈవెంట్‌కు భాగస్వామిగా ఉంది. సంస్థ సీఈవో సత్యనారాయణ పాతూరి ఈ సందర్భంగా ప్రసంగించారు.ప్రస్తుతం మేము నాలుగు రాష్ట్రాల్లో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు) పనిచేస్తున్నాము. త్వరలో మహారాష్ట్ర, ఒడిశా తదితర రాష్ట్రాల్లో మా సేవలు ప్రారంభిస్తాము. ప్రస్తుతం ఉన్న 124 బ్రాంచీలను 2030 నాటికి 250కి పెంచే లక్ష్యం పెట్టుకున్నాం. రూ. 12,500 కోట్ల బిజినెస్‌ను వచ్చే ఐదేళ్లలో రూ. 30,000 కోట్లకు తీసుకెళ్లతాం. ఇప్పటివరకు 60 లక్షల మంది కస్టమర్లకు సేవలు అందించాము. ప్రస్తుతం 2.5 లక్షల మంది యాక్టివ్ సభ్యులున్నారు. రిజిస్ట్రేషన్ నుండి ఇతర కార్యకలాపాల వరకు అన్నీ డిజిటలైజ్ చేయబోతున్నాం అని సి.ఈ. ఓ తెలిపారు.

## ఆన్ తే రా కిచెన్ అండ్ బార్ సరికొత్త అవుట్‌లెట్ షురూ



**జూబ్లీహిల్స్,జూన్27(ప్రజాజ్యోతి) :** నగరంలో మంచి తెలుగు వంటకాలకు, ఆహ్లాదకరమైన డైనింగ్ అనుభవాలకు పేరుగాంచిన ఆన్ తే రా కిచెన్ అండ్ బార్, తమ ఆరో బ్రాంచ్‌ను నగరంలో ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ లోని ప్రధాన బ్రాంచ్ లో వారు మాట్లాడుతూ ఆన్ తే రా పేరులోనే దాని ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల పేర్ల మొదటి అక్షరాలతో ఏర్పడిన ఈ పేరుకు తగ్గట్టుగానే, ఈ బ్రాండ్ తెలుగు వంటకాల సంప్రదాయాలపై అపారమైన ప్రేమను కలిగి ఉంది. ఇక్కడ మూడు తెలుగు ప్రాంతాల ప్రసిద్ధ, ఎన్నో ఏళ్లుగా ఆదరణ పొందుతున్న వంటకాలను ఒకేచోట చేర్చి, ఆధునిక, ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తున్నారు. ఇది కేవలం రెస్టారెంట్ మాత్రమే కాదు. ఇది తెలుగు సంస్కృతిలోకి ఒక ప్రయాణం. ఆహారం కథలు చెప్పే, ప్రతి వంటకం మామూలాలకు గౌరవం లాంటిదని మేము సృష్టించాం" అని ఆయన వివరించారు. "మా లక్ష్యం కేవలం కడుపు నింపే భోజనం అందించడం మాత్రమే కాదు తెలుగు వారి ఆత్మీయ ఆతిథ్యాన్ని పూర్తిగా ప్రతిబింబి ంచే ఒక మధురానుభూతిని సృష్టించడమే మా ప్రధాన ఉద్దేశం. మా వంటకాల సంప్రదాయాన్ని, రుచిని, మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ, కుటుంబాలకు, ఆహార ప్రియులకు, మరియు అలసటను దూరం చేసుకుని విశ్రాంతి తీసుకోవాలనుకునే స్నేహితులకు ఒక కొత్త, అభిమాన ప్రదేశంగా మారుతుందని మేము బలంగా ఆశిస్తున్నాం" అని వివరించారు. మీరు మీ ప్రియమైన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి హాయిగా రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదించవచ్చు, పానీయాలు తీసుకోవచ్చు,

మరియు రోజువారీ ఒత్తిడిని మర్చిపోయి విశ్రాంతి తీసుకోవచ్చు. ఎందుకంటే కేవలం నోరూరించే వంటకాలు, పానీయాల గురించి మాత్రమే కాదు, ఇది నిజానికి బంధాలను బలపరుచుకుంటూ, అందరూ కలసికట్టుగా గడిపే విలువైన సమయం గురించి."

# స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి**

**మైలార్దేవుపల్లిలో ఘనంగా పూరి జగన్నాథ్ రథయాత్ర, వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**కాటేదాన్ లోని పూరి జగన్నాథ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి)** స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవుపల్లిలో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకొని డివిజన్ లోని కాటేదాన్ దేవాలయంలో పూరి జగన్నాథ్ స్వామివారి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. అనంతరం కాటేదాన్ హనుమాన్ దేవాలయం నుంచి లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ పూరి జగన్నాథ్ ఆలయం వరకు సాగిన రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆకాంక్షించారు.పూరి జగన్నాథ్ స్వామి వారి ఆశీస్సులతో చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, వర్షాలు విరివిగా పడి, పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండేల స్వామివారి దీవించాలన్నారు. జన సంగ్రాహంతో కూడిన ఇంత మంచి కార్యానికి సహకరిస్తున్న పోలీస్ సిబ్బందికి మరొకసారి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, మన్మోహన్ రెడ్డి, అభిమన్యు, పొప్పట్ మున్నా, ఎన్ను శంకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, జగన్నాథ్, కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు





# సిపిఐ మహేశ్వరం మండల సహాయ కార్యదర్శిగా దార్ల.బ్రహ్మాచారి

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 27 (ప్రజా జ్యోతి)** సిపిఐ మహేశ్వరం, కందుకూరు మండలాల మహాసభ శుక్రవారం మహేశ్వరం నియోజకవర్ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని ఎస్విజే ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి బి దత్తు నాయక్ విచ్చేసి మహేశ్వరం మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మహేశ్వరం మండలం కార్యదర్శిగా పి. దేవేందర్ గౌడ్,గత 30 సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో సామాన్య కార్యకర్తగా అడుగుపెట్టి సిపిఐ పార్టీకి తన వంతు సేవలందించిన దార్ల.బ్రహ్మాచారి సేవలను గుర్తించిన సిపిఐ నాయకులు మహేశ్వరం మండలం సిపిఐ సహాయ కార్యదర్శిగా బాధ్యతలు



అప్పగించారు.నూతన కమిటీలో 21 మంది కౌన్సిల్ సభ్యులు,9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మహేశ్వరం మండలం సహాయ కార్యదర్శి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దార్ల. బ్రహ్మాచారి మాట్లాడుతూ సిపిఐ పార్టీ నాయకులు తన సేవలు గుర్తించి తనపై



నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చుతానని అన్నారు. మహేశ్వరం మండలంలో సిపిఐ పార్టీ కార్యకర్తలను ఏకం చేసి సిపిఐ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన సిపిఐ నాయకులు పాలమాకుల జంగయ్య, ఆందోజు రవీంద్ర చారి, పానుగంటి పర్వతాలు, బి.దత్తు నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్లోబల్ విజన్ ఆవిష్కరణను ప్రకటించిన సేవ్ ఎర్త్ మిషన్



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తో చరిత్ర సృష్టించిన తర్వాత సేవ్ ఎర్త్ మిషన్ అహ్మదాబాద్‌లో గ్రాండ్ గ్లోబల్ విజన్ ఆవిష్కరణను ప్రకటించినట్లు సేవ్ ఎర్త్ మిషన్ ఇండియా చాప్టర్ అధ్యక్షుడు సందీప్ చౌదరి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ మేల్కొలుపును ప్రేరేపించేలా 'ఏక్ పెడ్ మా కే నామ్' బ్యానర్ కింద కేవలం 1 గంటలో 5 లక్షల కంటే ఎక్కువ చెట్లను నాటిన చారిత్రాత్మక ఘనత తర్వాత, సేవ్ ఎర్త్ మిషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. 2040 నాటికి 30 బిలియన్ చెట్లను నాటడం, ప్రపంచాన్ని నికర సున్నా కార్బన్ ఉద్గారాల వైపు నడిపించడం అనే సేవ్ ఎర్త్ మిషన్ యొక్క ప్రపంచ వ్యూహాన్ని ప్రారంభించే ఒక స్మారక సమావేశం జూలై 3న అహ్మదాబాద్‌లోని ఐకానిక్ గిఫ్ట్ సిటీ క్లబ్‌లో జరుగుతుందని తెలిపారు.

# జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జికి సన్మానం



**చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):** ఇటీవల చేవెళ్ల జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ఉపాధ్యాయ్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి దశరథ రామయ్య ను చేవెళ్ల బారు అసోసియేషన్ ఉపాధ్యక్షులు గౌండ్ల కృష్ణ గౌడ్, నర్సింలు, జనరల్ సెక్రెటరీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శాలువాతో సన్మానించి ఆహ్వానం పలికారు. పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రామ్ రెడ్డి రవిశంకర్ గౌడ్ గురువా రెడ్డి, పాండు రంగారెడ్డి మధుసూదన్ రెడ్డి, సత్యానందం, గీత వనజాక్షి, ఉపేందర్ రెడ్డి, జైపాల్, చంద్రశేఖర్, రామకృష్ణ, ప్రకాష్, శివరాజ్, ప్రభాకర్ రెడ్డి, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం

**1,00,000 రూపాయల విరాళం అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**

**లింగందాన గ్రామస్తులకు అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**కేశంపేట జూన్ 27 ప్రజా జ్యోతి** కేశంపేట మండలంలోని లింగం దాన గ్రామంలో నూతనంగా పోచమ్మ గుడి నిర్మాణానికి లింగందాన గ్రామస్థుల కోరిక మేరకు పోచమ్మ ఆలయ నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయల విరాళాన్ని లింగందాన గ్రామస్తులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహృదయంతో అడిగిన వెంటనే ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పాపిరెడ్డి గూడ మాజీ ఎంపిటిసి రాంచందర్, లింగందన గ్రామస్థులు క్రిష్ణయ్య, రామస్వామి,జంగయ్య ఇస్త్రారి, బాలయ్య, మల్లేష్, నాగరాజు,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారి పక్కనే ఉన్న మట్టి కుప్పలను వెంటనే తొలగించాలి

**డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన తూమ్ సంతోష్ కుమార్**



**కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ గ్రామంలోని ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర మజీద్ ఎదురుగా మట్టి కుప్పలని ఎత్తివేయాలని శుక్రవారం ఓబీసీ చైర్మన్ తూము సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మూసాపేట్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. కొన్ని సంవత్సరాల క్రితం ఉండే పాత వాటర్ ట్యాంకు సంపు ఉండేది దాన్ని రోడ్డు వైడింగ్ లో భాగంగా కూల్చివేయడం జరిగింది. కూల్చిన మట్టి కుప్పలు అలాగే వదిలి వేయడం వలన ఆ మట్టి కుప్పలపై ఎక్కడో ఇల్లులు కూల్చివేసిన వ్యర్థాలను తీసుకువచ్చి రాత్రి వేళలలో ఈ మట్టి కుప్పలపై పోసి వెళ్తున్నారు. దీనివలన మెయిన్ రోడ్డులో మట్టి కుప్పలు దర్శనమిస్తున్నాయి. చుట్టుపక్కల వారికి వాటి వలన చాలా ఇబ్బందికరంగా ఉందని డిప్యూటీ కమీషనర్ ఈ విషయంపై తగు చర్యలు తీసుకొని మట్టి కుప్పలని ఎత్తివేయాలని త్వరలో రాబోయే పీర్ల పండుగ ఉంది కనుక ప్రక్కనే పీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కోరడం జరిగింది. ఈ విషయం పై స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తోట రాజు, ఆనంద్ పాల్గొన్నారు.

## చంద్రబాబుపై కల్వకుంట్ల కవిత మాట్లాడిన

# మాటలను ఖండిస్తున్నాను

**కట్ట వెంకటేష్ గౌడ్**



**శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):** మీ అయ్యకు రాజకీయ బిక్ష పెట్టిందే మా తెలుగుదేశం పార్టీ తెలంగాణ సెంటిమెంట్తో పది సంవత్సరాలు తెలంగాణ ప్రజల రక్తం పీల్చుకొని తాగిన మీరు చంద్రబాబు నాయుడుని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు కాలేశ్వరంలో చేసిన దోపిడీ వెలకట్టలేనిది,తెలంగాణలో బతుకమ్మలే ఎవరికి తెలియనట్టుగా బతుకమ్మలాడిచ్చి వేలకోట్లు దోచుకోమని బడుగు బలహీన వర్గాల బతుకులు నాశనం చేశారు,ప్రపంచ మహిలా లోకమే తలదించుకునేటట్టుగా లిక్కర్ స్కాం చేసి భారతదేశంలో ఆర్థిక మూలాలని దెబ్బ కొట్టిన మొదటి మహిళగా చరిత్రలో నిలిచినావు ఇలాంటి దుర్మార్గము మహిళవు చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు నీకెక్కడిదమ్మా నిన్నటి వరకు మీ అన్న దుర్మార్గుడని ఒక డ్రామా ఆడి మళ్లీ పోయి నీ అయ్యా సంక చేరి పూటకు ఒక మాట మాట్లాడె చరిత్ర మీది . ఫోన్ టాపింగు తో ఎంతోమంది మహిళల జీవితాలను సర్వనాశనం చేసిన నీచ చరిత్ర, వ్యాపారస్తుల ఫోన్లు టాప్ చేసి ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులలో వాటాలు తీసుకున్న దుర్మార్గం చరిత్ర మీది,మీ అయ్య మొదటి సారి గెలిచింది తెలంగాణ సెంటిమెంట్తో రెండోసారి గెలిసింది ఫోన్ టాపింగ్లతో అంతేతప్ప మీరు గొప్పోళ్ళు కాదు చరిత్రహీనులు అని గుర్తుపెట్టుకోండి బనకచర్లపై బి ఆర్ ఎస్,కాంగ్రెస్ ఓట్ల రాజకీయాలతో అవగాహన రాయిత్యంతో మాట్లాడుతున్నారు. సముద్రంలో కలిసిపోయే నీరును బనకచర్లకు మలుపుకొని రాయలసీమ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా చేయాలని సంకల్పంతో చంద్రబాబు నాయుడు చూస్తున్నారు.అంతే తప్ప తెలంగాణపై ప్రేమ లేక కాదు తెలంగాణను అభివృద్ధి చేసిందే చంద్రబాబు నాయుడు విజన్ 20 20 అభివృద్ధి పలాలు తింటూ గొప్పలకు పోవడం సరికాదని కాంగ్రెస్ బి ఆర్ ఎస్ లకు హెచ్చరిస్తున్నాం రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు ని విమర్శిస్తే మీరు మీ పార్టీ కనుమరుగైపోవడం ఖాయం.భారతదేశంలో ఉన్న ఇతర ముఖ్యమంత్రులు చంద్రబాబు ని ఆదర్శంగా తీసుకున్నరు అంత గొప్ప విజన్ కలిగిన నాయకుని ఏదో విధంగా విమర్శిస్తే హైలెట్ అయిపోతాను అనుకుంటున్నావేమో ఆవిరై పోతావు జాగ్రత్త అని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ అన్నారు.

## బంగారం అపహరించిన

# ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**తక్కల్లపల్లి వద్ద మహిళ నుంచి బంగారం దొంగిలింత**



**యాచారం, జూన్ 27 (ప్రజాజ్యోతి):** మహిళ మెడలో నుంచి బంగారం అపహరించిన ఇద్దరు వ్యక్తుల్ని పథకం ప్రకారం చాకచక్యంగా వ్యవహరించి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 23న అప్పారెడ్డిపల్లికి చెందిన బండ పార్వతమ్మ మేడిపల్లిలో తమ బంధువుల ఇంటి నుంచి తన ఊరైనా అప్పారెడ్డిపల్లికి వస్తుండగా తక్కల్లపల్లి పోచమ్మ దేవాలయం వద్ద బస్సు కోసం ఎదురుచూస్తుంది. ఇదే అదునుగా భావించి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి ఆమె మెడలో నుంచి మూడు తులాల బంగారాన్ని లాక్కొని వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలు ఇచ్చిన ఆధారాల ఆధారంగా పోలీసులు బంగారాన్ని దొంగిలించిన వారిని అరెస్టు చేశారు. వీరిలో శ్రీనివాసపురం, రామంతపూర్, ఉప్పల్ లో ఓ అద్దె ఇంట్లో ఉంటు జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న నీలం నరేష్ (28)ను, డ్రైవర్ గా పనిచేస్తున్న మంగళపల్లికి చెందిన దానమోని వెంకటేష్ (25)గా గుర్తించినట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం వారిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.



# విద్యుదాఘాతంతో ఆవు మృత్యువాత

**మోమిన్పేట్ జూన్ 27 (ప్రజా జ్యోతి):** విద్యుదాఘాతానికి గురై ఆవు మృతిచెందిన సంఘటన మోమిన్ పేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మేకల రాజరత్నం రోజు మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద ఆవులను మేపుతున్నాడు. సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి వచ్చే క్రమంలో పొలంలో ఉన్న విద్యుత్ స్తంభంకు సపోర్టుగా ఉన్న విద్యుత్ వైర్లకు ఆవు తగిలి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ అధికారుల వైఫల్యం వల్లే మా ఆవు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు జీవన ఉపాధి కోసం ఆవును తెచ్చుకుందామని ఆవు పాలు అమ్ముతున్నాం కానీ ఇంతలో ఆవు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చెందారు. 20 రోజుల క్రితం ఒక లేగ దూడకు జన్మనిచ్చింది.సుమారు దాని విలువ అరవై వేల రూపాయలు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# వంద పడకల ఆసుపత్రి స్థలం అప్పగింత

**స్మశాన వాటిక లో జరుగుతున్న నిర్మాణ పనుల పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



బాలానగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని చరబండరాజు నగర్ లో "మాల జంగం" కులస్తుల స్మశాన వాటికలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా మౌళిక వసతుల పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ముఖ్యంగా చరబండరాజు కాలనీలో రానున్న వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రభుత్వ పాఠశాల సమీపంలో మట్టి కుప్పలు మోరీ కాల్వలపై అలాగే వదిలేశారని, మట్టి కుప్పల వల్ల పాఠశాల విద్యార్థులకు, కాలనీవాసులకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. ఈ విషయమై సంభందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. పాఠశాల పరిసరాల్లో చెత్తను తొలగించాలని, బస్తీ మలుపులో ఎడమవైపు వర్షపు నీరు వెళ్లే విధంగా మరమ్మత్తుల్లో భాగంగా పనులు చేపట్టాలనారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ గుడిమళ్ల ఆశ, వర్క్ ఇన్సపెక్టర్ రాములు, స్థానిక నాయకులు దేవులపల్లి కృష్ణామూర్తి, కందుల రమేష్ గుప్తతో పాటు స్థానికులు యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేయకుండానే వెనుతిరిగిన అధికారులు

**మరోసారి లోక్ అదాలత్ ను ఆశ్రయిస్తా**

**అందరి సమక్షంలో నే సర్వే చేయాలని అడ్డు కున్న రైతులు**

**మల్కాపూర్ గ్రామస్తుడు శాంతు కుమార్**



తాండూర్ జూన్ 27 ప్రజా జ్యోతి : తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 75 లో గ్రామానికి చెందిన శాంతు కుమార్ కు చెందిన భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారనే ఉద్దేశంతో మూడు నెలల క్రితం హైదరాబాద్ లోని లోక్ అదాలత్ లో ఫిర్యాదు చేసినట్లు భూ నిర్వాసితుడు (పట్టాదారు)శాంతు కుమార్ మీడియాకు వివరించారు. తనకు న్యాయం చేయాలంటూ హైదరాబాదులోని లోక్ అదాలత్ ను ఆశ్రయించడంతో శుక్రవారం రోజు 75 సర్వే నెంబర్ కు సంబంధించి సర్వే చేసేందుకు వచ్చిన అధికారులు భూమిని పరిశీలించి సర్వే చేయకుండానే వెనుతిరిగారని చెప్పారు. సర్వే నంబర్ లోని మిగతా పట్టాదారులను సంప్రదించకుండానే మీకు వచ్చిన ఎలా సర్వే చేస్తారని సర్వే అధికారులను అక్కడ ఉన్న కొందరు రైతులు ప్రశ్నించారు. దీంతో సర్వే చేయకుండానే అధికారులు వెని తిరిగారని చెప్పారు. ఇట్టి భూమి విషయమై మరోసారి లోక్ అదాలత్ ను ఆశ్రయిస్తానని పట్టాదారు శాంతు కుమార్ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలి**

**విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహులు**



కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) : ప్రతి ఒక్కరు తమ చుట్టూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకుంటే ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని ఎంతమాలజీ సూపర్వైజర్ నరసింహులు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ సూచనలతో శుక్రవారం ఎంటమాలజీ సూపర్వైజర్ డి నరసింహులు సిబ్బందితో కలిసి వర్షాకాల నేపథ్యంలో దోమల నివారణలో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీలో ఉన్నటువంటి జీవన్ జ్యోతి హై స్కూల్ లో విద్యార్థి విద్యార్థినులకు దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన మున్సిపల్ కమిషనర్



చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి):చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశం శుక్రవారం చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, ఏఈ ప్రభాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్



కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) : శ్రీరాములోరి జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కుటుంబంతో సహా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్రాహ్మణుల సూచనలతో రాముల వారి కల్యాణంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



చేవెళ్ల జూన్ 27(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశం ను బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ అసిఫ్, న్యాయవాది సురేందర్ యాదవ్, ఎండి మోయిజ్ యు, అనిల్ ఎండి తాజా మియా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అందరి సహకారంతో చేవెళ్ల మున్సిపల్ ను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.